ప్రధాని మోడీ తల్లి హీరాబెన్‌కు ఆలయం

కర్నూలు జిల్లాలో భూమి పూజ!

అమరావతి, నవంబర్ 17 (తెలుగు ప్రభ) : ఎపిలోని కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండలం గుడికల్ (గుండికల్) గ్రామంలో ప్రధాని మోడీ తల్లి హీరాబెన్ మోడీ పేరిట నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ (శంకుస్థాపన) నిర్వహించారు. ప్రధాని మోడీ తల్లి హీరాబెన్ మోడీ స్మృత్యర్థం మాతా శ్రీ మందిరం చారిటబుల్ సొసైటీ అధ్వర్యంలో గుడికల్ గ్రామంలో ఈ ఆలయ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. దాతల విరాళాలతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో హీరాబెన్ మందిరంతో పాటు పరమశివుడు, దక్షిణా మూర్తి, శ్రీరాముడు, వినాయకుడి ఉపాలయాలను కూడా నిర్మించనున్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు శివకుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం ఆలయంలో ప్రతిష్ఠించేందుకు సుమారు రూ. 3 లక్షల వ్యయంతో హీరాబెన్ మోడీ పాలరాతి విగ్రహాన్ని ఇప్పటికే సిద్ధం చేశారు. నిధుల లభ్యతను బట్టి రాబోయే రెండు నెలల్లోనే ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ట్రస్ట్ భావిస్తోంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవను కూడా జోడించాలనే ఉద్దేశంతో ఇదే ప్రాంగణంలో ఒక గోశాల, అనాథాశ్రమాన్ని కూడా ఏర్పాటు చేయాలని నిర్వాహకులు సంకల్పించారు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆదోని ఎమ్మెల్యే పి.వి. పార్థసారథి మాట్లాడుతూ.. దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన నరేంద్ర మోదీకి జన్మనిచ్చి, పెంచి పెద్దచేసిన హీరాబెన్ మోడీకి ఈ ఆలయం ఒక గొప్ప నివాళి అని పేర్కొన్నారు. ఈ నిర్మాణం సమాజంలో మాతృమూర్తుల పట్ల గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని పార్టీల నేతల హాజరు: ఈ భూమి పూజ కార్యక్రమానికి బీజేపి, జనసేన నేతలతో పాటు వైసిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావడం విశేషం. కాగా, హీరాబెన్ మోడీ 2022 డిసెంబర్ 30న తన 99వ ఏట కన్నుమూసిన సంగతి విదితమే.

ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి దేవర అనూష శ్రీకారం

నేడే శంఖవరంలో కార్యాచరణ ప్రారంభం

శంఖవరం, నవంబర్ 17 (తెలుగుప్రభ) : నోటుకు, మద్యం బాటిల్కు ఓటును అమ్ముకునే దుస్థితికి స్వస్తి పలకాలి. గ్రామం తన భవిష్యత్తును తానే నిర్ణయించుకోవాలి. గ్రామ స్వరాజ్యమే నిజమైన ప్రజాస్వామ్యం. ఈ సిద్ధాంతంతో, సరికొత్త ఆలోచనతో కాకినాడ జిల్లా రాజకీయాల్లో సంచలనానికి తెరలేపుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి బీజం పడింది. గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ గ్రామాలను గుప్పిట్లో పెట్టుకుని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్న శక్తుల నుంచి గ్రామాలకు విముక్తి కల్పించడమే ఈ ఉద్యమ లక్ష్యం. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రాతినిధ్య ఎన్నికల విధానంలో ప్రలోభ రాజకీయాలకు ఓట్లేసే విధానానికి స్వస్తి పలుకుతూ, గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా సరికొత్త ఆలోచన, సిద్ధాంతాలతో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి భారత చైతన్య యువజన పార్టీ కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ నేత, తెలుగు మహిళా జాగృతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ దేవర అనూష యాదవ్ శ్రీకారం చుట్టారు.

ఎన్నికల ప్రలోభాలే ఉద్యమ నేపథ్యం...

గ్రామ పంచాయతీ ఎన్నికల పోరు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, నోటు, మద్యం బాటిళ్ల వంటి ప్రలోభాలను పెట్టుబడిగా పెట్టి స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేసే విధానాల నుంచి గ్రామాలకు విముక్తి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, శంఖవరం మండలంలో డా. అనూష యాదవ్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి నాంది పలికారు. ఈ నెల 19న మూడో దశ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో రేపు నవంబర్ 18న డా. అనూష యాదవ్ తన అనుచరులు, మద్దతుదారులు, ప్రజాస్వామ్యవాదులతో కలిసి శంఖవరం మండలంలో క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రారంభించ నున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శంఖవరం మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలలో స్వతంత్ర అభ్యర్థులను కలిసి ఎన్నికల బరిలో ప్రలోభ రహిత, స్వేచ్ఛా, స్వచ్ఛ, జీరో బడ్జెట్ ఎన్నికల ప్రచారానికి, సరికొత్త ప్రజాస్వామ్య విధానానికి తొలి అడుగ వేయనున్నారు. అంతేకాకుండా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మరికొన్ని గ్రామ పంచాయతీలతో పాటు కాకినాడ జిల్లాలోని తుని, పిఠాపురం నియోజకవర్గాల్లోనూ ఈ ఉద్యమాన్ని విస్తరించాలని నిర్ణయించారు. గ్రామ స్వరాజ్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, రేపటి కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలియజేయాలని ప్రజాస్వామ్యవాదులకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, స్వతంత్ర అభ్యర్థుల ప్రోత్సాహం, గ్రామ స్వరాజ్య సాధన లక్ష్యంగా చేపడుతున్న ఈ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రలోభ రాజకీయాలకు స్వస్తి, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ స్వరాజ్యానికి నాంది పలకాలని కోరారు. ఇతర వివరాలకు టీం అనూష యాదవ్ సభ్యులను 93926 21620, 89857 74488, 98664 10870, 95055 19585, 99494 35559, 84462 34795 నంబర్లలో సంప్రదించాలని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

ఎవరీ దేవర అనూష యాదవ్ ...

కాకినాడ జిల్లా యువ రాజకీయ నాయకురాలు, సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ (బి.ఎ.) పట్టా పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ – గ్రేడ్ – 1 – ఎండోమెంట్స్ శాఖ) చందక దారబాబు భార్యామణి. స్వయం ఉపాధిగా ఎంబ్రాయిడరీ వర్క్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. తుని నియోజకవర్గం తొండంగి మండలంలో నివాసం ఉంటున్నారు. గతంలో భారత చైతన్య యువజన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో – ఆర్డినేటర్గా పనిచేశారు. 2024 భారత సార్వత్రిక ఎన్నికల్లో 25 ఏళ్ల వయసులో



భారత చైతన్య యువజన పార్టీ (బి.సి.వై. పార్టీ) తరపున కాకినాడ లోక్ సభ నియోజకవర్గం నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి మంచి గుర్తింపు పొందారు. దేశంలోనే అతి పిన్న వయస్కులైన ఎంపీ అభ్యర్థుల్లో ఒకరిగా నిలిచారు. ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం ఓటర్ల జాబితాలో పార్ట్ నెం 74 లోని క్రమ సంఖ్య 1135తో ఓటరుగా నమోదైన అనూష యాదవ్ ప్రస్తుతం ఇదే నియోజకవర్గంలో స్వేచ్ఛ, స్వచ్ఛ, జీరో బడ్జెట్ ఎన్నికల ప్రచారం వంటి సిద్ధాంతాలతో ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించడం ఈ నియోజకవర్గ రాజకీయాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ : నెం. 76-8-10/1, ఎఫ్.నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద)

(రుణగ్రహీత/సహ-దరభాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకమ్దారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను స్వాధీనం చేసుకుని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

1) దరభాస్తుదారు & సహ-దరభాస్తుదారు పేరు మరియు చిరునామా: బాలాజీ ట్రైల్స్ అండ్ శానిటరీ బాలాజీ ట్రైల్స్ అండ్ శానిటరీ డి.నెం.13-4-6/ఎ, బొమ్మిరెడ్డి వారి వీధి కొవ్వూరు కొవ్వూరు-534350 ఆంధ్రప్రదేశ్. **2. దుద్దుపూడి సరేంద్ర చౌదరి** ఫ్లాట్ నెం 503 సాయి తేజ హైట్స్ సాయి తేజ హైట్స్ కొవ్వూరు కొవ్వూరు కొవ్వూరు కొవ్వూరు-534350 ఆంధ్రప్రదేశ్. **3. లక్ష్మి బాలాజీ ట్రైల్స్ అండ్ శానిటరీ** లక్ష్మీ బాలాజీ ట్రైల్స్ అండ్ శానిటరీ డి.నెం. 4-209 పిడింగొయ్య పంచాయతీ ధవళేశ్వరం తూర్పు గోదావరి జిల్లా వేమగిరి-533125, ఆంధ్రప్రదేశ్. **4. దీ నాగేంద్ర వరప్రసాద్** ఫ్లాట్ నెం 503 సాయి తేజ హైట్స్ కొవ్వూరు కొవ్వూరు కొవ్వూరు కొవ్వూరు-534350 ఆంధ్రప్రదేశ్ **5. దుద్దుపూడి లక్ష్మీ ప్రసన్న** ఫ్లాట్ నెం 503 సాయి తేజ హైట్స్ సాయి తేజ హైట్స్ కొవ్వూరు కొవ్వూరు కొవ్వూరు కొవ్వూరు-534350, ఆంధ్రప్రదేశ్. **6. దేవిన శ్రీ భవ్య** ఫ్లాట్ నెం - 503 సాయి తేజ హైట్స్ కొవ్వూరు కొవ్వూరు కొవ్వూరు కొవ్వూరు-534350 ఆంధ్రప్రదేశ్. **రుణ ఖాతా నెం. 49193290, రావలసిన బకాయి మొత్తం: 17-11-2026 నాటికి రూ. 2,29,87,872/-** (రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్భై రెండు రూపాయలు మాత్రమే).

సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: --- లేవు.

స్థిరాస్తి సెక్యూరిటీల వివరణ: సెక్యూరిటీల షెడ్యూలు-ఎ: పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో కొవ్వూరు మునిసిపల్ ఏరియా, కొవ్వూరు గ్రామంలోని పాత 13 వార్డు, ప్రస్తుత 19వ వార్డు, జిరాయితీ మెరక ఆర్.ఎస్.నెం. 643/1లో ప్రస్తుత కొలతల ప్రకారం 432 1/2 చ.గ.ల విస్తీర్ణంలో దక్షిణం వైపు 222 1/2 చ.గ.లలో డోర్ నెం. 13-4-6/1, అసెస్‌మెంట్ నెం. 1076002558తో దాబా గదులు మరియు డోర్ నెం. 13-3-5, అసెస్‌మెంట్ నెం. 1076002557తో దక్షిణం వైపు సైట్‌తో గల ఇల్లు. సరిహద్దులు వివరములు: తూర్పు: 31-10 అ.ల తో దుద్దుపూడి శ్యామలాదేవికు చెందిన సైట్, **దక్షిణం:** 59-03 అ. మునిసిపల్ రోడ్డు, **పడమర:** 35-08 అ. మునిసిపల్ రోడ్డు, **ఉత్తరం:** 59-01 అ.లతో 'బి' షెడ్యూల్‌లోని 4వ ఐటం పైన తెల్పిన సరిహద్దుల పరిధిలో 222 1/2 చ.గ.లు లేదా 186-032 చ.మీ.ల సైట్ మరియు పైన తెల్పిన వాటిలో డోర్ నెం దాబా గదులతో బ్రైట్‌క్స్ ఇల్లు వాటా మరియు డోర్లు, డోర్‌చెస్, విండోస్, కప్ బోర్డ్స్, సీలింగ్ కరెంట్ సర్వీస్ నెం. 552, 7211 మరియు మునిసిపల్ నీటి కుళాయి మరియు అన్ని అనుభవ హక్కులు కలిగి. **ఐటం నెం.2:** పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో కొవ్వూరు మునిసిపల్ ఏరియా, కొవ్వూరు గ్రామంలోని పాత 13 వార్డు, ప్రస్తుత 19వ వార్డు, జిరాయితీ మెరక ఆర్.ఎస్.నెం. 643/1లో ప్రస్తుత కొలతల ప్రకారం 432 1/2 చ.గ.ల విస్తీర్ణంలో ఉత్తరం వైపు 210 చ.గ.లలో మరియు డోర్ నెం. 13-3-5, అసెస్‌మెంట్ నెం. 1076002557తో ఉత్తరం వైపు 105 చ.గ.లలో గల ఇల్లు జంతు చర్మంతో షెడ్.. సరిహద్దులు వివరములు: తూర్పు: 16-66 అ.ల తో దుద్దుపూడి శ్యామలాదేవికు చెందిన సైట్, **దక్షిణం:** 59-1 అ.ల తో దుద్దుపూడి లక్ష్మి ప్రసన్న యొక్క సైట్, బ్రైట్స్ ఇంటి వాటా, **పడమర:** 15-35 అ.ల మునిసిపల్ రోడ్డు, **ఉత్తరం:** 59-02 అ.లతో మునిసిపల్ రోడ్డు. పైన తెల్పిన సరిహద్దుల పరిధిలో 105 చ.గ.లు లేదా 87-793 చ.మీ.ల సైట్ మరియు పైన తెల్పిన వాటిలో డోర్ నెం బ్రైట్స్ ఇంటి వాటా, దక్షిణం వైపు బ్రైట్స్ ఇంటి వాటా, సీలింగ్, కరెంట్ సర్వీస్ నెం. 7998 మరియు లావటరీ, బాత్‌రూం మరియు సాధారణ దారులు, నీటి వనరులు, డ్రైనేజ్ దారులు మరియు అన్ని అనుభవ హక్కులు కలుపు.

రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది & సమయం	బయానా ఆఖరి తేది & సమయం
రూ .2,43,33,500/-	రూ .24,33,350/-	రూ .1,00,000/-	19-12-2026న ఉ. 11 గం॥ల నుండి మ. 12.00ల వరకు	18-12-2026న సా. 06.00 గం॥ల వరకు

టెండరు సహిత వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

(1)వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 గం॥ల అపరిమిత పాడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం విధంగా ఉంటుంది. (2) ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను **https://www.bankeauctions.com** వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్"** పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారునే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కైవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అని లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ **https://www.bankeauctions.com**) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్డ్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటరాక్టివ్ బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు లాగిన్ ఐడి & పాస్ వర్డ్ సృష్టించుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ ప్రక్రియలు, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొ॥గు వాటి శిక్షణ; డిమానిస్ట్రేషన్ అవసరమైన వారు **మెస్సర్స్ ని ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడ్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్ట్ హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129**ను సంప్రదించవచ్చును. **3.** ఆసక్తి గల బిడ్డర్లు వేలంపై అస్తులు మరియు భ్రాంచ్‌ని సందర్శించి రుణములు, ఛార్జీలకు సంబంధించి అవసరమైన సమాచారమును పొందవలెను. కొనుగోలుదారులు అన్ని విషయములపై అకసంతకట/ ఆమెసంతట వారే స్వంతంగా విచారించుకుని థర్డ్ పార్టీ ఆసక్తిని మరియు రుణములను మరియు అదనపు ఛార్జీలను మొ॥గు వాటిపై విచారించుకోవలెను. అన్ని చట్టబద్ద బకాయిలు అనగా ఆస్తి పన్నుపు, విద్యుత్ బకాయిలు మరియు ఏదేని ఇతర బకాయిలు ఏమైనా ఉన్నచో, అస్తికి అటాచ్ చేసినవి ఉన్నచో విజయవంతమైన బిడ్డర్(లు) / బ్రిజాసిక కొనుగోలుదారు(లు) చెల్లించవలెను. బిడ్ దాఖలకు పూర్వమే పైన తెల్పిన ఆస్తి/ ఆస్తులకు సంబంధించి ఇతర బకాయిలు ఏమైనా ఉన్నచో, అస్తికి అటాచ్ చేసినవి ఉన్నచో విజయవంతమైన బిడ్డర్(లు) / బ్రిజాసిక కొనుగోలుదారు(లు) చెల్లించవలెను. బిడ్ దాఖలకు సంబంధించి అతను/ ఆమె / వారే స్వంతంగా విచారించుకుని తృప్తి పొందవలసినదిగా బిడ్డర్ (లు) / బ్రిజాసిక కొనుగోలుదారు(లు) లను కోరడమైనది. **4.** జిల్లాసిక బిడ్డరు వేలంలో వ్యక్తిగతంగా హాజరు కావలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొని అతడు/ ఆమె / వారంతట వారే బిడ్డింగ్ కొరకు ప్రభావితమగునట్లు అతడు / ఆమె ప్రాతహూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వవలెను. ఇందుకు సంబంధించి ఎటువంటి అభీకృత వ్యక్తిని అనుమతించరు. **5.**కాగోరు బిడ్డర్ బిడ్డరు ఫారాలను మేనేజర్, **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: నెం. 76-8-10/1, ఎఫ్.నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ 520012,** వేలం ప్రదేశం: **నెం. 76-8-10/1, ఎఫ్.నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ 520012,** వద్ద నుండి పొందవచ్చును. **6.**కాగోరు బిడ్డర్ తమ బిడ్డను సీల్డ్ ఎన్వలప్‌లలో నిర్ణీత బెందరు ఫారంలో మాత్రమే అథరైజ్డ్ ఆఫీసర్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్"** పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి బెందరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన **18.12.2026న లేదా ఆలోగా సా. 06.00 గం॥ల** వరకు దాఖలు చేయాలి. **7.** అస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: నెం. 76-8-10/1, ఎఫ్.నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ 520012, సిహెచ్. శ్రీనివాసరావు (9963928773), రాఘవేంద్ర (9848102103), షేక్ అజ్జుల్ కరీం (9885391224)**ను సంప్రదించవచ్చును. **ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి పీద విక్రయించబడుతుంది. 8.**లీల్డ బెందర్లు కాగోరు పాటదారుల సమక్షంలో బెందరు-కమ్-వేలం అమ్ముకం ప్రకటించిన **19.12.2026న ఉ. 10.30 గం॥లకు** తెరవబడతాయి. వీరిని బెందరు సహిత వేలం అమ్ముకంగా గుర్తించబడును. సాధారణంగా అది క్లోజ్డ్ బెందర్ల రూపములో ఉంటున్నప్పటికీ అభీకృత అధికారి క్లోజ్డ్ బెందరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అధ్వి సందర్భములో అమ్ముకం అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి చెందను. అమ్ముకం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** ధృవీకరణకు లోబడి ఉంటుంది. **9.**విజయవంతమైన బిడ్డరు అమ్ముకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్ముకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్ముకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. విజేత బిడ్డర్ పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి విజేత బిడ్డర్‌కు పరిశీలించబడి అమ్ముకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. **10.** అమ్ముకం సర్టిఫికేట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్ముకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. **11.** విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించవలసిన చార్జీలను/రుసుమును భరించాలి. **12.** విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్‌టి ఏవైన ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. **13.** అభీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెందర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్ముకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్ముకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

తేది: 17-11-2026, ప్రదేశం: కొవ్వూరు — సం/- అభీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

వినూత్నంగా సర్పంచ్ ఎంపిక

రూ.25.60 లక్షలతో సర్పంచ్ పదవికి అభ్యర్థి ఖరారు

నక్కలపల్లిలో వినూత్న ఎంపిక విధానం..

చీటీల ద్వారా తొమ్మిది మందిలో ఒకరి ఎంపిక

అమరావతి, నవంబర్ 17 (తెలుగుప్రభ): గ్రామాభివృద్ధికి ఎవరు ఎక్కువ నిధులు కేటాయిస్తారనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని సర్పంచ్ అభ్యర్థిని ఎంపిక చేసుకున్న ఘటన అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం నక్కలపల్లిలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ సర్పంచ్ పదవి మహిళకు రిజర్వ్ కావడంతో తొమ్మిది మంది అభ్యర్థులు పోటీకి ఆసక్తి చూపారు. ఎన్నికల కోసం భారీగా ఖర్చు చేసే బదులు, ఆ మొత్తాన్ని గ్రామాభివృద్ధికి వినియోగిస్తే బాగుంటుందనే ఆలోచనతో గ్రామస్తులు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సర్పంచ్ పదవిని ఆశిస్తున్న అభ్యర్థులు గ్రామాభివృద్ధికి ఎంత మొత్తం కేటాయించగలరో చీటీలపై రాసి వేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియలో తొమ్మిది మంది పాల్గొన్నారు. గ్రామస్తుల సమక్షంలో చీటీలను తెరిచి చూడగా, స్థానిక నాయకుడు సుధర్శన్ రెడ్డి తన భార్య అఖిల పేరుతో అత్యధికంగా రూ.25.60 లక్షలు కేటాయిస్తామని రాశారు. దీంతో గ్రామస్తులు అఖిలను సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఖరారు చేసేందుకు అంగీకరించినట్లు సమాచారం. గతంలోనూ ఇదే గ్రామంలో రూ.21 లక్షల విరాళం ప్రతిపాదనతో సర్పంచ్‌ను ఎంపిక చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే, గ్రామస్తులు అనుసరించిన ఈ విధానానికి చట్టబద్ధత లేదని స్పష్టమవుతోంది. పంచాయతీ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు, పంచాయతీరాజ్ చట్టం ప్రకారమే జరగాలి. చీటీల ద్వారా లేదా వేలం తరహాలో అభ్యర్థిని ఎంపిక చేసుకోవడం అధికారిక ఎన్నికల ప్రక్రియకు ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేస్తున్నారు. నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్ తదితర అధికారిక ప్రక్రియల ద్వారానే సర్పంచ్ ఎన్నిక చెల్లుబాటు అవుతుంది.



క్యాస్టింగ్ కౌచ్‌పై నటి రమ్యకృష్ణ సంచలన వ్యాఖ్యలు

- **నిన్న జరిగింది... నేడు జరుగుతోంది, రేపూ జరుగబోతుంది..!**
- **అంటూ బోల్డ్ కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్...**
- **టాలీవుడ్ లోని చీకటి కోణంపై నిజాయితీ, ధైర్యంగా మాట్లాడటంపై నెటిజన్ల ప్రశంసల వెల్లువ**



అమరావతి, నవంబర్ 17 (తెల